జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 4,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 7

# సీఎం రేవంత్ రెడ్డి కృషి వల్లే మామూనూర్ ఎయిర్ పోర్టు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 03, ప్రజా జ్యోతి.

ఈరోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు &హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె. ఆర్ నాగరాజు, వరంగల్ ఎం. పి కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. సమావేశంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి వల్లే వరంగల్ లోని మామూనూర్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, వరంగల్ వాసుల చిరకాల కోరిక నెరవేరుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. వివరాలు 2లో..

# ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష



**- ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి...**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 03, ప్రజా జ్యోతి.

ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా..

వివరాలు 2లో..

# ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు

**అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరగాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి బ్యూరో మార్చి 3 (ప్రజాజ్యోతి) :

ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని అక్రమ రవాణా పై నిరంతరం పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం,నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.

వివరాలు 2లో..




# సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం.. ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 03, ప్రజా జ్యోతి :

సమీకృత కలెక్టరేట్ ఆవరణలో (IDOC) రెండవ అంతస్తులో సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉండటం..


## సీఎం రేవంత్ రెడ్డి కృషివల్లే మామునూర్ ఎయిర్ పోర్టు..



ఎయిర్ పోర్టు నిర్మాణ భూసేకరణకు ఏనాడూ సహకరించలేదని ఈ సందర్భంగా అన్నారు. గత 10 ఏళ్లల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేని పనులను కాంగ్రెస్ చేస్తుంటే మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మా వల్లనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఈ సందర్భంగా అన్నారు.

## నాగుర్లను సన్మానించిన గందె వెంకన్న...





**పరకాల మార్చి 3 ప్రజా జ్యోతి:** వరంగల్ - హనుమకొండ జిల్లాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడి గా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ను అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సం"రా లుగా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ రంగంలో వరంగల్, హనుమ కొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేష న్ కి ఎనలేని సేవలు అందిస్తూ.. ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తూ ఎరువుల, పురుగు మందులు విత్తనంపై దుకాణాల యజమానుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అను నిత్యం కృషి చేస్తూ..వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల చేస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు.

## తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం బాధాకరం...!

### -బిసి ప్రజాసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వాసం సురేష్



**సంగెం,మార్చి03(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడమంటే తెలంగాణ రాష్ట్రంలో యావత్ బిసి నేతలనే సస్పెండ్ చేసినట్లని బిసి ప్రజాసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం సురేష్ అన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ఈ సస్పెన్షన్ ఖండిస్తూ బిసి ప్రజాసంఘం నాయకులంతా మల్లన్న ప్రశ్నించే గొంతుక అని,తీన్మార్ మల్లన్నను రెడ్డి నాయకులు మాత్రమే కాంగ్రెస్ పార్టీ నుండీ సస్పెండ్ చేశారని,నిజమైన కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదని,ఈ సస్పెన్షన్ ను ఖండిచకపోతే,కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ,ఎస్టీ,బిసిల నాయకులను ఎదగనివ్వరిని,మల్లన్నకు జరిగిన అన్యాయం మరెవ్వరికి జరగకూడదని,నాడు బిఆర్ఎస్ నుండీ సస్పెండ్ చేసిన ఈటెల రాజేందర్ కు ఎస్సీ,ఎస్టీ,బిసి నాయకులు మద్దత్తు తెలిపినట్లుగానే మల్లన్నకు తెలిపాలని వాసం సురేష్ కోరారు.

# ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష

### - ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి... - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 03, ప్రజా జ్యోతి. :** ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాల లో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం..ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 03, ప్రజా జ్యోతి :**సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ( %×ణూజ% ) రెండవ అంతస్తులో సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉండటం వలన అందరికీ అనుకూలంగా ఉంటుందన్నారు. డి ఎం హెచ్ ఓ నాయకత్వంలో ప్రోగ్రాం అధికారులు ,సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు. అలాగే అన్ని విభాగాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయకుమార్ , అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ .మదన్మోహన్రావు, పిఓడిటి డాక్టర్ కె.లలితాదేవి, జిల్లా టీబి నియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు ,ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్,అడ్మినిస్ట్రేటివ్



అధికారి శ్రీ కె రాజేష్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, గణాంక అధికారి, ప్రసన్నకుమార్ సూపర్డెంట్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి బ్యూరో మార్చి 3 (ప్రజాజ్యోతి) :** ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని అక్రమ రవాణా పై నిరంతరం పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం,నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు , ఇరిగేషన్ ఈ ఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. 5

# ఎండిపోతున్న పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి

**- దేశానికి అన్నం పెట్టే రైతుకు కష్టం**
**- పొలాలు ఎండిపోతున్న పట్టించుకోని ప్రభుత్వ పాలకులు**
**- రైతులకు కల్లిబొల్లి మాటలు చెప్పి కాలం వెల్లదీస్తుంది**
**- ఎండిన పొలాలకు సర్వే చేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**
**- డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కి అందజేసిన సీపీఎం పార్టీ నాయకులు**




**దేవరుప్పుల, మార్చి 03 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ మహిపాల్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సింగారం రమేష్ మాట్లాడుతూ ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంతమంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీస్తుందని, నవాబుపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రైతుల పంటలకు నీరు అందించాలని కరెంటు నిరంతరం అంతరాయం లేకుండా చూడాలని, రిజర్వాయర్ నుండి నీటిని చెరువులు కుంటలు నింపితే రైతుల పంటలు ఎండిపోయేవి కాదని, రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని, రైతు భరోసా సాగు చేస్తున్న భూములకు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ 2014 నుండి 2023 లోపు రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ల నుండి నీరును అందించి రైతుల పంటలు ఎండిపోకుండా చూడాలని, లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, కాసర్ల మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోతే పోరుబాట పడతాం

**- వ్యవసాయ సహాయ సంచాలకులకు వినతిపత్రం**
**- విచారణ పారదర్శకంగా చేయాలి**
**- కంపెనీల ఆర్గనైజర్లపైన పీడీయాక్ట్ పెట్టాలని డిమాండ్**
**- రాజకీయ పార్టీల అండతో ప్రజలను మోసం చేయడంపై ఆగ్రహం**
**- ఆర్గనైజర్లకు సంబంధించిన ఎరువుల దుకాణాలను సీజ్ చేయాలి**
**- ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**




**వెంకటాపురం,మార్చి3(ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వ్యవసాయ శాఖా పనితీరు సరిగాలేదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. సోమవారం వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మను నాయకులు కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, పూనెంసాయి వెంకటాపురం మండల కేంద్రం లోని వ్యవసాయ కార్యాలయం లో కలిసి వినతి పత్రాన్ని అందిచారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మొక్కజొన్న కంపెనీల పేరుతో ఆర్గనైజర్లు రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని రైతులను కోట్ల రూపాయలకు ముంచేసారని అవినాష్ వర్మకు తెలిపారు. బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అని చెప్పి రైతులకు కంపెనీ అగ్రిమెంట్స్ ఏమి ఇవ్వలేదనని అన్నారు. ఎకరానికి మూడు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని నమ్మబలికి నట్లు వివరించారు. పంట దిగుబడి రాకపోతే కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పిస్తానని రైతులకు తెలిపినట్టు వ్యవసాయ అధికారికి తెలియజేసారు. గత పదిహేను రోజుల నుండి రైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వలేదన్నారు. సింజెంట, హైటేక్, మోన్సెంట, సీపీ వంటి విదేశీ విత్తన కంపెనీల ఆర్గనైజర్ల పైన ఇంతవరకు ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మను నాయకులు నిలదీశారు. ఆర్గనైజర్ల ఎరువుల దుకాణా లను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి లక్ష యాభై వేలు, ప్రతి ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయలు కౌలు కంపెనీ నుండి అందేలా చూడాలని వినతిపత్ర ంలో పేర్కొన్నట్టు తెలిపారు. రైతులు కంపెనీ మేనేజర్లతో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. విచారణ పారదర్శకంగా జరిపించాలని కోరారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరుబాట పడతామని హెచ్చరించారు. మొక్కజొన్న రైతుల పైన రాజకీయ పార్టీల వైఖరి ఏమిటని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసే ఆర్గనైజర్లను పార్టీల నుండి బహిస్కరించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు.

## ఆధార్ సెంటర్ నిర్వాహకులకు పై చర్యలు తీసుకోవాలి

**-భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్.**



**మంగపేట, మార్చి 03 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ఎప్పుడు చూసిన మూసి ఉండడంతో మండ లంలోని మారుమూల గ్రామాల నుంచి వస్తున్న వృద్దులు, చిన్నపిల్లలు, వికలాంగులు, ప్రస్తుతం ఆధార్ కార్డు నందు తప్పులు సరిచేసుకునేందుకు వీలు లేక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నా రని ఇట్టి ఆధార్ సెంటర్ నిర్వాహ కులకు పై చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మీసేవ నిర్వాహకులకే ఆధార్ సెంటర్ అప్పగించడం వలన పని ఒత్తిడి వల్ల ఆధార్ సెంటర్ తెరవలేని పరిస్థితి ఉందని పనివేళలలో ప్రజలకు అందుబాటులో ఉండే నిరుద్యోగులకు అవకాశం కల్పించి మండల ప్రజలకు ఆధార్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## రాయపర్తి ఎం.ఈ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్.



**రాయపర్తి ,మార్చి, 3(ప్రజాజ్యోతి):** రాయపర్తి, మండల ఇన్చార్జి విద్యాశాఖ అధికారి గా మామునూరి శ్రీధర్ సోమవారం మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఎం. ఈ. ఓ గా బాధ్యతలు స్వీకరిఒచడం సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విధిగా పాఠశాలలకు హాజరుకావా లని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఆయనను ఎం. ఆర్సి సిబ్బంది జెరిపోతుల యాకయ్య, శ్రీనివాస్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## కోటగుళ్ళను సందర్శించిన దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్ పెక్టర్ కవిత



**గణపురం మార్చి, 3(ప్రజాజ్యోతి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను సోమవారం రాత్రి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్ పెక్టర్ నందనం కవిత సందర్శించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను సాదరంగా ఆహ్వానించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ కవితను ఘనంగా సన్మానిఒచి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాష్ట్రప్రభుత్వ పదవ తరగతి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుంది



**నర్సంపేట/మార్చి, 3(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పేరుతో ఓ వర్గానికి వంత పాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుంది, వెంటనే ఎస్ఎస్సి ఇఆర్టి తీసుకున్న దిక్కుమాలిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పరీక్ష సమయాలు ఉదయం వేళలో నిర్వహించాలి. ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం రంజాన్ మాసం పేరు చెప్పి పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షవేళలో మార్పులు చేస్తూ ఎస్సీఈఆర్టీ తీసుకున్న దిక్కుమాలిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వరంగల్ డీఈఓ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఎర్రటి ఎండలను చూసి తల్లిదండ్రులు మరియు విద్యావేత్తలు వైద్యులు ఒంటిపూట బడులు నడపాలని విజ్ఞప్తి చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో ఈ దిక్కుమాలిన నిర్ణయాన్ని తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు, ఈనెల 6వ తేదీ నుండి జరిగే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నము 12:15 నుండి 3:15 వరకు సమయం నిర్ణయిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒక సర్క్యులర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రంజాన్ మాసం కు విద్యార్థుల పరీక్షలకు ఏం సంబంధం ఉందో విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి విద్యార్థులకు సమాధానం చెప్పాలి. విద్యార్థి మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో మిట్టమధ్యాహ్నం మండుటెండల్లో పరీక్షలు నిర్వహించమని ఏ విద్యావేత్తలు వైద్య నిపుణులు సలహా ఇచ్చారో రాష్ట్రవ్యాప్తం తెలియజేయాలి, ఈ రాష్ట్రం ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం సిగ్గుచేయడానికి మండి పడ్డారు, ఎస్సీఈఆర్టీలో పనిచేస్తున్న అధికారుల మతిభ్రమించినట్టుందనీ, అందుకే ఇలాంటి పనికిమాలిన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష సమయాలు ఉదయం వేళలో నిర్వహించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందనీ, లేదంటే జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఏబీవీపీ హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్ల అజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ కు అర్హత సాధించిన తేజో కిరణ్



**నర్సంపేట/మార్చి, 3(ప్రజాజ్యోతి):** నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కి అర్హత సాధించారు. ఎనిమిదో తరగతికి చెందిన బర్ల తేజో కిరణ్ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నట్లు హెచ్.ఎం రమాదేవి తెలిపారు. దీని ద్వారా విద్యార్థికి ఆర్థికంగా లబ్ది జరగనుంది. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ. 12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. బర్ల తేజో కిరణ్ ని హెచ్.ఎం రమాదేవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. మిగతా విద్యార్థులు తేజోకిరణ్ ని స్ఫూర్తిగా తీసుకుని స్కాలర్ షిప్ లు సాధించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ పొన్నం మహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్, కల్పన దేవి, రవీందర్, డానియల్, సుధాకర్, ప్రతాప్, ఫాతిమా, ప్రభాకర్, అండాల, అరుణ, శ్రీదేవి, వెంకటయ్య, రఘుపతి పాల్గొన్నారు.

## ఆటో కన్సల్టెన్సీ గూడ్స్ ఓనర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారిగా బాషిపాక సదయ్య



**సంగెం,మార్చి03(ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో కన్సల్టెన్సీ గూడ్స్ అండ్ ఓనర్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలను ఓటింగ్ పద్ధతిలో నిర్వహించగా సంగెం మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన భాషిపాక సదయ్య ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో కన్సల్టెన్సీ జిల్లా కోశాధికారిగా ఎన్నికయ్యారు. అలాగే ఆటో కన్సల్టెన్సీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పేర్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా బండ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోశాధికారి సదయ్య మాట్లాడుతూ.. ఆటో కన్సల్టెన్సీ సమస్యలను అర్దం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలలో డీజే సౌండ్స్ పెడితే కఠిన చర్యలు

**- సిఐ మహేందర్ రెడ్డి**



**పాలకుర్తి మార్చి03(ప్రజాజ్యోతి):** వివాహ, శుభకార్యాలు, వేడుకలలో డీజే సౌండ్స్ నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలుతీసుకుంటామని, డీజేలను సీజ్ చేస్తామని తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో డీజే నిర్వాహకుల ఉద్దేశించి సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి ఇతర పోటి పరీక్షలు జరుగుతున్నాయని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వివాహ ఊరేగింపులలో ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై, వివాహాలు, శుభకార్యాలు చేసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉద్యమకారుణ్ణి పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే



**సంగెం,మార్చి03(ప్రజాజ్యోతి):** కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సంగెం మండలకేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పే నాగార్జున శర్మను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి మనోధైర్యం నింపారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అన్నారు.

## మిస్టరీ హత్య కేసును చేధించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి03(ప్రజాజ్యోతి):** గత రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసిపి సతీష్‌బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్దురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్‌స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్ అప్పంగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్దురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ దర్యాప్తులో బయటపటడంతో వృద్దురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో వుంది పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈ హత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమములో డిసిపి రవీందర్ పాల్గోన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్



**భీమదేవరపల్లి మార్చ్ 3 (ప్రజాజ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదెవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన జె ఎస్ ఆర్ టీ సభ్యులు, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి అభిమాని కాదాసు పవన్ అమ్మ క్షాదాసు స్వరూప అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు . వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వీరి వెంట గ్రామస్తులు టీం సభ్యులు ఉన్నారు .

# ఎండాకాలంలో కూడా చెరువులు మెత్తడి పడేవి

**- ఆకేరు వాగు ఎండింది.. అన్నదాత కడుపు మాడింది**
**- కానరాని ఎస్ఆర్ఎస్‌పి నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రావూరు రైతులు**
**- కాంగ్రెస్ వస్తేనే రైతులకు కష్టాలు తప్పవు**
**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పర్వతగిరి, మార్చి, 3(ప్రజాజ్యోతి):** సాగునీరు లేక బోర్లు పడక అరిగోసలు పడుతున్న అన్నదాతకు అండగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని, చేసేది ఏమి లేక చావే మాకు శరణ్యం అని నీరు కోసం బిక్కుబిక్కుమంటూ ఎదురు చూస్తున్న రైతులు, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి ఫోన్ చేసి తమ గోడు వెళ్ళబోసుకోగా వెంటనే స్పందించి పార్టీలకు అతీతంగా రైతుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈ ఎన్ సి, ఎస్ ఈ , ఈ ఈ, డి ఈ ల తో ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరడం జరిగింది. గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లో ఎండాకాలంలో కూడా చెరువులు మెత్తడి పడేవని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఈ ఆకేరు వాగు చెక్ డ్యామ్ లు ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని, ఈ చెక్ డ్యామ్ ల మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం,సోమారం జామస్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగవుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ కమలా పంతులు, మాజీ సర్పంచులు చింతపట్ల మారుతి సోమేశ్వరరావు, బండి సంతోష్, ఆమడగాని రాజు యాదవ్,విజయ్, మాదుగుల రాజు ఎంపిటిసి పర్వతగిరి,మాజీ ఉపసర్పంచ్లు ఆమ్లా నాయక్,నరేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, పార్టీ గడ్డి యాకయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్, గ్రామస్తులు రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ బ్యూరో, మార్చి 03 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి సంధ్యారాణి, గార్లతో పాటు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (88) రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువ గా భూ సంబంధిత సమస్యల పై 23 దరఖాస్తులు కలెక్టరేట్ సూపర్డెంట్ 15, జిల్లా వ్యవసాయ శాఖ 11, జిడబ్ల్యూఎం 2, డిసిఎస్ఓ 5 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో దరఖాస్తుదారునికి తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లేని ఎడల వచ్చిన దరఖాస్తు మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ లక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు సాగునీటి సరఫరా పై దృష్టి సారించాలి




**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.**

**వరంగల్ బ్యూరో, మార్చి 03 (ప్రజాజ్యోతి):** యాసంగి పంటలకు సాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని, యాసంగి పంటల సంరక్షణకు అధికా రులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకో వాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మి, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 03**

భూపాలపల్లి నియోజవర్గంలోని వివిధ గ్రామాలల్లో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలు, కుంటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరు గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో ల్యాదెళ్ల కొమురక్క కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు గణపురం మండలం బుద్దారం గ్రామంలో బంక భిక్షపతి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు వారివెంట మాజీ వైస్ ఎమ్ పి పి విడిదినేని అశోక్ బాబురావు కరుణాకర్ పాల్గున్నారు.



## జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాటాలు చేయాలి

**-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**-జనగాంలో సభ్యత్వ నమోదు ప్రారంభం**



**జనగామ, మార్చి 03(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఏ విధంగానైతే ఏకమై పోరాడారో అదే స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు మేలు కంటే కీడే ఎక్కువగా జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జర్నలిస్టులు సమస్యలపై సమిష్టిగా పోరాటాలకు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మొదటి సభ్యత్వంను నీల నరేశ్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి కొలుపుల వివేకానంద, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు భాస్కర్, నాయకులు జానకి రాములు,నాసగోని శ్రీనివాస్, చింతకింది కృష్ణమూర్తి, మంగ శంకర్,బొడ్డు రంజిత్,గుండా రాజు, గూడూరు కరుణాకర్,గూడూరు లెనిన్,బొడ్డు పవన్,అశోక్,పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలకు కట్టుబడి ఉన్నాడు

**- సోదా రామకృష్ణ.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 03, (ప్రజాజ్యోతి):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని వాడవాడల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశ కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 7, 8, 9 వార్డులలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమాలు అడుగు బలహీన వర్గాలకు మరింతగా ఆడవాళ్లకు పథకాలతో పాటు కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి






పరకాల నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూస్తున్నారని అన్నారు. కులగనున, ఎస్సీ వర్గీకరణ భారతదేశంలోని సాహసపోతపైన నిర్ణయాన్ని అమలు తీసుకున్న ముఖ్యమంత్రిని గుండెల్లో పెట్టుకుని చూడాలని మన తెలంగాణ ప్రజలందరి నా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్స్, వార్డ్ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరిక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత

**-ఎస్.ఆర్. ఆర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, మార్చి 3, (ప్రజాజ్యోతి):** ఎస్ .ఆర్ . ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌రాయపర్తి మండలం మైలారం గ్రామంలోగత 20 రోజుల నుండి టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేసులోని సోమవారం ఫైనల్ మ్యాచ్ జరిగి గెలిచినా టీమ్ లకు బహుమతిలు ప్రదానం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ



జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఫస్ట్ ప్రైజ్ రాయపర్తి టీం సెకండ్ ప్రైజ్ మైలారం. మరియు బహుమతిల దాతలు లేతకుల రంగా రెడ్డి, దశమంత్త రామ్ రెడ్డి, కోలా నాగరాజ్ గౌడ్ ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, మేనేజ్మెంట్ కమిటీ నాయకులు ఊళ్లేంగాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, గబ్బేట ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## అంకుశాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవం



**టేకుమట్ల మార్చి 03 మార్చి 03(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణరెడ్డి ఆదేశాల మేరకు టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో అంకుశాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా గిరవెన భాస్కర్, ఉపాధ్యక్షులుమేకల శ్రీకాంత్,కూకట్ల రమేష్,ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్,సంయుక్త కార్యదర్శి బండి కుమార్,మేకల అనిల్, సహాయకార్యదర్శిగా తిప్పిరెడ్డి రవీందర్ రెడ్డి, పండుగ ఓదెలు,మేకల సురేందర్,కోశాధికారిపండుగ అయిలయ్య, ప్రచార కార్యదర్శి గుర్రపు సందీప్, ముఖ్యసలహాదారులునందికొండ రామ్ రెడ్డి, పోతనవెన ఐలయ్య, ఎనగంటి రాజేందర్, ఓజ్జా ఐలయ్య,కాసాని మహేందర్,సాదా మహేందర్,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బందెల నరేష్,మాజీ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి,పోతనవేన ఐలయ్య,మాజీ మార్కెట్ డైరెక్టర్ మారం లింగారెడ్డి, గువ్వడి లక్ష్మణ్,మేకల రాజు,నానవేని కుమార్,పండుగ ఓదెలు,దానవెన రాజు, అంబ్బేంగుల రాజయ్య,మమ్మద్ షౌవుసెన్,ఊటూరి తిరుపతి,ఓజ్జా కుమార్ తదితరులు పాల్గొన్నారు.